## KEY ANSWERS



తరగతి : 8 విషయం : తెలుగు ప్రథమ భాష

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | I. సరియైన జవాబును గుర్తించి రాయడం. | (16×1=16) |
| 1 | C | పబ్బం | 1 |
| 2 | A | సవర్ణదీర్ఘ సంధి | 1 |
| 3 | C | ద్విగు సమాసం | 1 |
| 4 | D | పైవన్నియూ | 1 |
| 5 | D | అసమ్మతి | 1 |
| 6 | B | పుత్రుడు | 1 |
| 7 | A | పిల్లి | 1 |
| 8 | C | ఉత్తరం | 1 |
| 9 | D | న గణం | 1 |
| 10 | B | నూరు పద్యాలు కలది | 1 |
| 11 | A | సి. నారాయణ రెడ్డి | 1 |
| 12 | B | పోతన | 1 |
| 13 | B | పదునైదు | 1 |
| 14 | C | దుర్గాదేవిని | 1 |

## KEY ANSWERS



తరగతి : 8 విషయం : తెలుగు ప్రథమ భాష

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 15 | A | తాడిపత్రి | 1 |
| 16 | B | నదీ తీరంలో | 1 |
| | | II. ఒక వాక్యంలో జవాబులు రాయడం. | (4×1=4) |
| 17 | | బయలాటకు మూలం బొమ్మలాట | 1 |
| 18 | | కుటీర పరిశ్రమ అంటే గృహ పరిశ్రమ | 1 |
| 19 | | సహజ పండితుడు బమ్మెర పోతన | 1 |
| 20 | | శిల్పాలు చెక్కేవారు శిల్పులు | 1 |
| | | III. క్రింది వాటికి మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయడం. | (6×2=12) |
| 21 | | ప్రాకారాలు, గోపురాలు, సభా మంటపాలు, నృత్య మందిరాలు, పందిళ్ళు, అంతఃపురాలు, విహార మండపాలు, మేడలు, మొదలైన వాటిని సాలెపురుగు నిర్మాణాలు చేసింది | 2 |
| 22 | | చేజేతులా మానవులను రాబందులకు ఆహారంగా ఇచ్చెడి కఠినాత్ములయిన సుల్తానులకు నా కవితామృతాన్ని చిందించిన పాపానికి నాకు ధనం లభించదని పిరదౌసి వాపోయాడు. | 2 |
| 23 | | మానవుడు కోడి కూయటంతోనే నిద్ర లేచి, గంగా నదిలో స్నానం చేసి ఉతికిన బట్టలు , దరించాడు. తోటలోకి పూల కోసం వెళ్ళాడు. | 2 |
| 24 | | ఆనందుడు అపారమైన తెలివితేటలూ, ప్రజ్ఞా, ప్రశాంతతా, చక్కని ప్రవర్తన కలవాడు. అతడి తెలివితేటలకు అందరూ ఆశ్చర్యపడి, అతన్ని ఎంతో ఆదరంతోనూ, గౌరవంతోనూ చూడసాగారు. | 2 |

# KEY ANSWERS



తరగతి : 8 విషయం : తెలుగు ప్రథమ భాష

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 25 | | కిత్తూరు రాణి చెన్నమ్మ బెళగావి జిల్లాలోని 'కాకతి' అనే గ్రామంలో 1778 లో జన్మించింది. బాల్యం నుండే విలువిద్య, కత్తి యుద్ధం. గుర్రపుస్వారి మొదలైన యుద్ధ విద్యలందు నైపుణ్యం సంపాదించింది. | 2 |
| 26 | | మార్జాలము ప్రతి దినము అర్ధ రాత్రి చప్పుడు చేయకుండా వృక్షమెక్కి పిల్లలను గొంతు కొరికి, తెచ్చి తొర్రలో పెట్టుకొని తినసాగెను. | 2 |
| | | IV. ఐదు లేదా ఆరు వాక్యాలలో జవాబులు రాయడం. | (3×3=9) |
| 27 | | పై చిత్రములోని వ్యక్తి భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు. ఈయన కర్నాటక రాష్ట్రంలోని చిక్కబళ్ళాపురం సమీపంలోని 'ముద్దేనహళ్ళి'లో 1861 సెప్టెంబర్ 15 న వెంకటలక్ష్మి శ్రీనివాస శాస్త్రి అనే దంపతులకు జన్మించాడు. ఈయన మైసూరు సంస్థానానికి దివానుగా పనిచేశాడు. ఆదర్శ సంస్థానంగా మైసూర్ సంస్థానాన్ని తీర్చిదిద్దాడు. ఈయన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించారు. ఆటోమేటిక్ స్లూస్ గేట్‌ను రూపొందించి ప్రపంచ ఇంజినీర్ల మన్ననలందుకున్నారు. ఈయన జీవితం నిజాయితీకి, క్రమశిక్షణకు మారుపేరు. | 3 |

## KEY ANSWERS

తరగతి : 8 విషయం : తెలుగు ప్రథమ భాష 

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| 28 | | పై చిత్రములోని వ్యక్తులు బలి చక్రవర్తి మరియు వామనుడు. బలి చక్రవర్తి ఒక రాక్షసరాజు. దేవతల విరోధి. ఈయన దానగుణం గల గొప్ప వ్యక్తి. శ్రీమహావిష్ణువు బలి చక్రవర్తి అణగద్రొక్కడం కోసం వామనావతారంలో వచ్చాడు. అలా వచ్చిన వామనుడిని ధన దాన్యాదులు. మరేమైనా కావాలా అని ప్రశ్నించాడు. దానికి వామనుడు నాకు అవేమి వద్దు కేవలం మూడడుగుల నేల మాత్రమే దానంగా ఇవ్వమన్నాడు. | 3 |
| | | వాక్యమునందలి అలంకారమును వివరించడం. | |
| 29 | | పై వాక్యం ఉపమాలంకారానికి చెందినది. ఉపమానోపమేయములకు చక్కని పోలికను వర్ణించి చెప్పుటను ఉపమాలంకారమంటారు.<br>వివరణ :<br>ఉపమేయం – జానకి<br>ఉపమానము – కోకిల<br>ఉపమావాచకం – లా<br>సమానధర్మం – అందంగా పాడింది. | 3 |
| | | V. అపరిచిత గద్యం చదివి దిగువ జవాబులు రాయడం. | (1×4=4)<br>(2×2=4) |
| 30 | | అ) శ్రీనాథుడు గౌడ డిండిమ భట్టును ఓడించాడు. ఈయన ప్రౌఢదేవరాయలచే ముత్యాలశాలలో కనకాభిషేక గౌరవాన్ని పొందాడు.<br>ఆ) శ్రీనాథుని రచనలు : హరవిలాసం, శృంగార నైషధం, భిమఖండం, కాశీఖండం, శివరాత్రి మహాత్మ్యం పల్నాటి వీర చరిత్ర మొదలైనవి. | 4 |

## KEY ANSWERS

తరగతి : 8 విషయం : తెలుగు ప్రథమ భాష 

| ప్రశ్న సంఖ్య | ఉత్తరం | ఉత్తరం వివరాలు | అంక విభజన |
|---|---|---|---|
| | | VI. చిత్రం ఆధారం చేసుకొని ఈ సమస్యను పరిష్కరించమని కోరుతూ సంబంధిత అధికారిగారికి లేఖ. | (1×5=5) |
| 31 | | తేదీ, స్థలము – 1 మార్కు<br>సంబోధన – 1 మార్కు<br>విషయానికి – 2 మార్కులు<br>ముగింపు, చిరునామ – 1 మార్కు<br>మొత్తం 5 మార్కులు | 5 |